విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 13 నవంబరు 2024 8 పేజీలు

● సహజ సంపదలను రక్షించుకోవలసిన వారే బక్షిస్తున్నారు

ఉచితం పేరుతో....

స్వర్ణముఖిని ఊడ్చేస్తున్న

ఇసుక మాఫియా

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలో ఇసుక మాఫియా రాత్రి, పగలు తేడా లేకుండా పెట్రేగిపోతుంది. స్థానిక అవసరాల పేరిట గోరంత అవసరానికి కొండంత ఇసుకను బయట ప్రాంతాలకు తరలిస్తున్నా సంబంధిత అధికారులు తనకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పెళ్లకూరు మండలం శ్రీకాళహస్తికి ఆరు కిలోమీటర్ల నుండి నాయుడుపేట వరకు సుమారు 30 కిలోమీటర్ల మేర స్వర్ణముఖి నది ఉంది. స్వర్ణముఖి నదిలో ఎక్కడా లేని విధంగా ఇసుక దిబ్బలు అధికంగా ఉండి, నదికి ఇరువైపులా ఉన్న గ్రామాలు వందలకొద్దీ మోటార్ పంపుసెట్లతో వేల ఎకరాలు పంట పండించుకుంటున్నారు.

2లో

అయ్యో...!

పాపం లహరి

● 'భవిత' పాఠశాల వద్ద మురుగు కాలువలో పడి విద్యార్థిని మృతి

పాపం... లహరి. 'భవిత' లో చేరిన మరుదినమే మురుగు కాలువలో పడి మృత్యువాత పడింది. తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చింది. ఈ విషాదకర ఘటన తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలంలో మంగళవారం పగలు చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణ శివారులోని అప్పలాయగుంట (ఈదులగుంట)లో నివాసం ఉన్న మధు, కల్పన దంపతులకు పెద్ది లహరి (6) అనే చిన్నారి ఉండేది. మధు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. ఈయన నిండ్ర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంటుగా పని చేస్తున్నాడు. లహరి మానసిక, శారీరక వికలాంగురాలు.

.... వార్త మెయిన్ పేజీలో ...

ఆటో డ్రైవర్లకు...

లైసెన్స్ , యూనిఫామ్ తప్పనిసరి

– డీఎస్పీ దేగల ప్రభాకర్

విశాలాంధ్ర - పలమనేరు : ఆటో డ్రైవర్లు తప్పకుండా లైసెన్స్, యూనిఫామ్ కలిగి ఉండాలని డిఎస్పి దేగల ప్రభాకర్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఆయన ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.

2

సోలార్ వినియోగంపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి

: జిల్లా కలెక్టర్: డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి : సోలార్ ఉత్పత్తి, వినియోగంపై గ్రామస్థాయిలోని ప్రజలకు పూర్తి స్థాయి లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ చాంబర్ నందు సౌర విద్యుత్ ఉత్పత్తి మరియు వినియోగం పై జిల్లా నెడ్ క్యాప్ మేనేజర్ దిలీప్ కుమార్ రెడ్డి,ఏపిఎస్పిడిసియల్, ఎస్ ఈ. సురేంద్రనాయుడు, జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలదేవి, నాబార్డు అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

2

పెండింగ్‌లో వున్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలి: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి

విశాలాంధ్ర –చిత్తూరు : రాష్ట్రవ్యాప్తంగా పలు యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి డిమాండ్ చేశారు. మంగళ వారం చిత్తూరులోని పీవీకేఎన్ కళాశాల వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 49వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షలు బండి చలపతి, మాట్లాడుతు సెంట్రల్ యూనివర్సిటీ లో విద్యార్థుల సమస్యలను పరిస్కరం చేయాలనీ ఎదవిధంగా పెలోషిప్ల ఇవ్వాలని, రాష్ట్రనికి కేటాయించిన ఐఐటీ, ఐజర్, ఐఐఐటి,విద్యాసంస్థల ను కేటాయించిన కొన్ని చోట్ల కేంద్ర విద్యాసంస్థల పునాధులకి పరిమితం అయిందని వెంటనే వాటిని పూర్తి పూర్తి చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిస్కారం చేసి నూతన భవనాలు ను ఏర్పాటు చేయాలనీ రాష్ట్రము లో ఖాళీగా ఉన్న కామటి, వార్డెన్, కుక్, వాచ్మెన్, పోస్ట్ లను భర్తీ చేసి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా

2

ఇసుక మాఫియా

(మొదటి పేజీ తరువాయి) అంతేకాకుండా ఎన్నో వందల గ్రామాలకు తాగునీటికి ఈ స్వర్ణముఖి నది నుండి పంపు సెట్లు ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటారు. ఈ ఇసుకను తరలించడం వల్ల నీటిమట్టం తగ్గిపోయి తాగునీరు కూడ దొరకదని స్థానిక ప్రజలు వాపోతున్న, పట్టించుకున్న నాయకులు గాని అధికారులు గాని కరువయ్యారం టున్నారు. పెళ్లకూరు మండల ప్రజానీకం ఒకప్పుడు స్థానిక అవసరాలకు మాత్రమే స్వర్ణముఖి నది నుండి ఇసుకనుతీసేవారు. ప్రస్తుతం ఇదే వ్యాపారంగా ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు తరలించి లక్షలు గడిస్తున్నారు. ప్రస్తుతం ఇసుక బదులు ఎక్కడ పట్టిన దర్శ్యాగడ్డితో స్వరముఖి దర్శనమిస్తుంది. ఈ దోపిడిని అడ్డుకోలేక కొంతమంది రైతులు, ప్రజలు హైకోర్టును ఆశ్రయించి స్టేట్ తెచ్చుకోవడం జరిగింది. అలాంటి వాటిలో కప్పుగుంట కండ్రిగ, ది రసన మాల, పెన్నేపల్లి, తాల్వాయిపాడు, మొదలైన గ్రామాల వారు ఉన్నారు. రైతులుకు సంబంధించి వందల కొద్ది వ్యవసాయ పంపు సెట్లు, ఎన్నో ఇతర మండలాలకు తాగునీటి సరఫరా ఉన్న పట్టించుకోకుండా అక్రమ రవాణాను అడ్డుకునే వారే కరువయ్యారు. ఇసుక ఫ్రీ అనడంతో రకరకాల మాఫియాలు ఇసుక వైపు కన్నేయడంతో గ్రామానికి రెండు మూడు ట్రాక్టర్లు ఉన్న పరిస్థితి పోయి వదుల సంఖ్యలో తీయడం మొదలైంది. ఈ విధానాన్ని అడ్డుకోకపోతే రాబోయే తరాలకు సాగునీరు, తాగునీరు అంధక ఎడారి ప్రాంతంగా మారుతుందని కొంతమంది మేధావులు హెచ్చరిస్తున్నారు. రాజకీయ నాయకులు అధికారులు కాపాడతారా కాజేస్తారా వేచి చూడడం తప్ప వేరే మార్గం లేదంటూ ఎవరైనా ఎదిరిస్తే వారిని ఇబ్బందులకు గురి చేయడంతో ప్రజలు చర్చిల్లో తప్ప కనీసం బయటకు వచ్చి చెప్పే ధైర్యం లేని దీనవస్థలో ఉన్నామని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇదే క్రమంలో పెన్నేపల్లి, తాల్వాయిపాడు గ్రామాల వద్ద ఇసుక తరలించకూడదని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ కోర్టు ఉత్తర్వుల సహితం కాపాడలేని అధికార యంత్రాంగంగా తయారైంది. రాత్రిపూట ఒక్కొక్క ప్రాంతంలో వదులకొద్దీ ట్రాక్టర్లతో ఇసుకను వారి కళ్ళ ముందే ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న సంబంధిత అధికారులు సోద్యం చూస్తున్నారు. కొన్నిచోట్ల డంపింగ్ చేసి టిప్పర్లతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం అధికారులు ఇంకనైనా మేలుకొని న్యాయం చేస్తారో లేదో చూడాలి?.

గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి) ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ ఉత్పత్తి మరియు విని యోగంపై గ్రామస్థాయి లోని ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబం దిత అధికారులకు సూచించారు.సోలార్ వినియోగంవల్ల కాలుష్య రహిత పర్యావరణహిత ఇంధన వినియోగం కొరకు సౌర విద్యుత్ ఉత్పత్తి ని చేపట్టి వినియోగంలోనికి తీసుకొచ్చేందుకు సంబందిత అధికారులు ప్రణాళికలను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సౌర విద్యుత్తు ఉత్పత్తిని ప్రోత్సహించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను తీసుకొచ్చా యని ఇందులో భాగంగా పి.ఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పథకం ను జిల్లాలో అమలుపరచడానికి ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్ పర్సన్ గా మరియు ఆరుగురు మెంబర్లుగా జిల్లా పరిషత్ సి.ఈ. ఓ, లీడ్ బ్యాంక్ మేనేజర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.పి.డి.సి.ఎల్, జిల్లా నెడ్ క్యాప్ అధికారి, మరియు ఇతర సిబ్బందితో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సదరు కమిటీ పీ.ఎం. సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన అమలును పర్యవేక్షిస్తుంది అని తెలిపారు.జిల్లా లో 5 వేల మంది జనాభా కలిగిన గ్రామాలను గుర్తించాలని జిల్లా పంచాయతీ అధికారిణి కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 19 న నిర్వహించే జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో గ్రామాలను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులు స్వయంగా తామే తమ ఇంటి పై భాగంలో సౌర విద్యుత్ తయారు చేసుకునే మరియు వినియోగించుకునే వెసులుబాటును కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ కల్పిస్తూ స్తోందన్నారు. అందుకు ఆసక్తి గలవారు దరఖాస్తును పి.ఎం సూర్య ఘర్ పోర్టల్ నందు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఒక కిలో వాట్ కు 30 వేల రూపాయలు, రెండు కిలో వాట్ లకు 60 వేల రూపాయలు, మూడు కిలో వాట్ లు మరియు ఆ పైన యూనిట్లకు 78 వేల రూపాయలు కేంద్రం నుండి రాయితీ వినియోగదారుని ఖాతాలో నేరుగా జమ అవుతుంది అని తెలిపారు. 100 కిలో వాట్లు పైబడిన ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్.వి.వి. ఎన్ మరియు నెడ్ క్యాప్ ఫేజ్ -1 లో సౌర విద్యుత్తు ప్లాంట్లు అమర్చడానికి సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. మోడల్ సోలార్ విలేజ్ కోసం 5 వే లు జనాభా కలిగిన 5 గ్రామాలను గుర్తించి వాటిని సోలార్ గ్రామాలుగా తీర్చి సిద్దేందుకు చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు.సోలార్ విద్యుత్ ఉత్పత్తి మరియు వినియోగించుటకు ఇప్పటికే జిల్లాలో 122 ప్రభుత్వ కార్యాలయాల ను గుర్తించడం జరిగిందని జిల్లా నెడ్ క్యాప్ మేనేజర్ కలెక్టర్ కు తెలియజేశారు.

లైసెన్స్ , యూనిఫామ్ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా మాట్లాడు తూ ఆటోల్లో నిబంధనల ప్రకారం ప్రయాణికులను ఎక్కించా లని అలాగే ముందువైపు ప్యాసింజర్లను కూర్చోపెట్టకూడదు అలా రూల్స్ అతిక్రమించి ఆటో నడిపిన ఎడల వారిపై జరిమానా వేయబ డును మరియు చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. డ్రైవర్లు ప్రతి ఒక్క రూ యూనిఫాం ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడవ కూడద న్నారు. అతివే గంగా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. కార్యక్రమంలో సిఐ నరసింహ రాజు,ఎస్ఐ స్వర్ణ తేజ , సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తా

కార్యకర్తలు అధైర్య పడవద్దు : భూమన కరుణాకర్ రెడ్డి

విశాలాంధ్ర - చిత్తూరు: ఉమ్మడి జిల్లాలో వైసీపీ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు భూమన్ కరుణాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం చిత్తూరులో వైసీపీ ఇంచార్జ్ విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో చిత్తూరు నియోజకవర్గ వైసిపి పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి పార్టీ అధికారంలో లేదని పార్టీ కార్యకర్తలు అధైర్య పడొద్దు అన్నారు. వైసీపీ పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడితే, ఎన్నికల సందర్భంగా టిడిపి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింద న్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేస్తుం దన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తాను అనే ఉద్యమాలు చేపట్టానని టిడిపి బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. వైసిపి పేదల సంక్షేమం కోసం పాటుపడితే టిడిపి ధనవంతులకు సేవ చేస్తున్నట్లు చెప్పారు. చిత్తూర్ నియోజవర్గం ఇంచార్జ్ విజయానంద రెడ్డి అనేక సేవా కార్యక్ర మాలు చేపట్టారని ఆయనకు పార్టీ కార్యకర్తలు అండగా ఉండాలన్నారు. వచ్చేది వైసిపి ప్రభుత్వం అన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తించాలని తెలిపారు. నేడు టిడిపి ప్రభుత్వం పోలీసు అడ్డుపెట్టుకొని పార్టీ కార్యకర్తలను వేధింపులకు గురి చేయడం భావ్యం కాదన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ టిడిపి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను దగా చేస్తున్నదన్నారు. ఈ ప్రభుత్వం ఎన్నో రోజులు పాలించే పరిస్థితి లేదని చెప్పారు. నేడు పోలీసులు ఇచ్చే పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడం బెదిరించడం జరుగుతుందని, ఇది ఎన్నో రోజులు కొనసాగ దన్నారు. సోషల్ మీడియా వరంగా నేడు టిడిపి ప్రభుత్వం రాద్ధాంతం చేస్తూ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడం శోచనీయమన్నారు. చిత్తూర్ వైసిపి పార్టీ ఇంచార్జ్ విజయానంద రెడ్డి మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలన్నారు. కరుణాకర్ రెడ్డి ఎన్నో ఉద్యమాలు చేపట్టి ఈ స్థితికి వచ్చారని ఆయన అడుగుజాడల్లో పార్టీ కార్యకర్తలు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి) సంక్షేమ హాస్టల్ మెస్ బిల్లులను పెంచాలని, పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్, మెస్ బిల్లులను విడుదల చేయాల న్నారు.సుదూర ప్రాంతాల నుంచి మండలాలకు, పట్టణాలకు వచ్చి చదువుకుం టున్న విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజ్ లను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రములో ఉన్న విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27నుంచి 30 వరకు విజయనగరం లో జరిగే ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల్లో తీర్మానం చేసి పోరాటానికి సిద్ధం కావాలని ,తిరుపతి జిల్లా నుంచి ఈ మహాసభలకు వేలాది మంది విద్యార్థులు తరలి వచ్చి జైప్రదం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ చిత్తూరు నగర కార్యదర్శి బాలాజీ నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమం కోసం రూ.4376 కోట్లు కేటాయించడంపై హర్షం

- ముస్లిం సోదరులు తరపున కృతజ్ఞతలు తెలిపిన షాకీర్ అలీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్ర పదవుల్లో ముస్లిం మైనార్టీలకు ప్రముఖ స్థానం కల్పించినందుకు,మైనార్టీ సంక్షేమం కోసం రూ.4376 కోట్లు కేటాయిం చడం టిడిపి రాష్ట్ర మైనారిటీ కార్య నిర్వాహక కార్యదర్శి. షాకీర్ అలీ హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడికి స్థానిక శాసనసభ్యులు వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర పదవుల్లో ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వ మైనారిటీ సలహాదారుగా క్యాబినెట్ ర్యాంక్ కేటాయించిన "ఎం.ఏ.షరీఫ్"కి. రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రకటించిన, "మౌలానా ముస్తాక్ అహ్మద్"కి, మైనార్టీ సంక్షేమం కోసం 4376 కోట్లు రూపాయలు కేటాయించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామ న్నారు. రాష్ట్ర శాసనసభలో తొలి బడ్జెట్ సమావేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం కోసం రూ.4,376 కోట్లు కేటాయిం చిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలం దరికీ ప్రయోజనం పొందే బడ్జెట్ను కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా గత జగన్మోహన్ రెడ్డి. ప్రభుత్వంలో మైనార్టీలకు అన్యాయం చేసిందని, హామీల పేరుతో మోసం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే మైనార్టీల కు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం దీనికి నిదర్శనమని, రాబోయే రోజుల్లో మైనార్టీలకు మరింత న్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు, శ్రీకాళహస్తి నియోజవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి మైనార్టీలకు వెన్నంటి ఉంటారని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం అందరికి న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతారని తెలియజేశారు.

నవంబరు 18న తిరుపతిలో కార్తీక దీపోత్సవం

విశాలాంధ్ర- తిరుపతి : పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని టిటిడి ఆధ్వర్యంలో నవంబరు 18వ తేదీన తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం మైదానంలో కార్తీక దీపోత్సవం జరగనుంది. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఇందుకోసం పరిపాలన మైదానంలో కార్తీక దీపోత్సవాలు నిర్వహించేందుకు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది.

కాపులూరు గ్రామంలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మండలపరిధిలో కాపులూరు,కూచివాడ గ్రామాలలో మంగళవారం వ్యవసాయశాఖ అధికారులు ఆధ్వర్యంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న నాయుడుపేటమండల వ్యవసాయ అధికారి గణేష్ నారుమడి యాజమాన్యంలో మెలుకువలు రైతులకు తెలియజ శారు.విత్తనాలు నారుమడి చల్లేముందు,కచ్చితంగా విత్తనశుద్ధి చేసుకొన వలెను అని తెలిపారు.30కిలోల విత్తనాలును 5సెంట్లు నారుమడిలో విత్తనాలు ఒక్కరోజంతా నానబెట్టి,12గంటలు మండికట్టి చల్లుకోవాలని తెలిపారు.నాటుకోవడానికి వారంరోజులు ముందు ఒకకిలో 3జి గుళికలు 5సెంట్లు నారుమడిలో చల్లవలెను అని రైతులు కు తెలియజే శారు.పంటకాలాన్ని బట్టి ఒకచదరపు మీటరకు 3,34,466 కుదుళ్ళు వుండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నాటిన తరువాత ప్రతి రెండు మీటర్లుకు 30 సెంటీమీటర్లు గాలిబాట ఉండేలా చూసుకోవాలని తెలిపారు.దీనివలన పైరుకు గాలి,వెలుతురు తగిలి చీడ పీడాల ఉధృతిని తగ్గించవచ్చునని తెలిపారుఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆయా గ్రామరైతులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు వెంటనే పంచాలి

విశాలాంధ్ర - వెంకటగిరి: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, బికేఎంయు ఆధ్వర్యంలో నవంబర్ 18న గ్రామ వార్డ్ సచివాలయం వద్ద ఆందోళనపై కరపత్రం విడుదల ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గంలోని ఇళ్ల స్థలాలు లేని వారు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామన్నారు. ఏఐవైఎఫ్ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గత ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు పట్టణంలో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలి ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం ఇచ్చే ఒక సెంటు స్థలం ఏమాత్రం సరిపోదని సిపిఐ, బికేఎంయు ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పేదల గ్రామాల్లో మూడు సెంట్లు , పట్టణంలో రెండు సెంట్లు చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. వీటిపై ఆంధ్రప్రదేశ్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ , వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ వార్డ్ సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి, ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో బికేఎంయు జిల్లా అధ్యక్షులు జె.తులసి రాజన్, వెంకటగిరి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి.బాలకృష్ణ, ఢిల్లీ, కె.రమణయ్య, బాలాజీ ఏఐవైఎఫ్ నియోజవర్గ కార్యదర్శి జై.కృష్ణ,అజయ్ పాల్గొన్నారు.

కరాటే పోటీలలో శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర - చంద్రగిరి: కరాటే పోటీలలో శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. తిరుపతిలోని ఎస్.వి.ఆర్ట్స్ కళాశాల శ్రీనివాస క్రీడా ప్రాంగణంలో సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నవంబర్ 9, 10 తేదీల్లో నిర్వహించారు. ఈ పోటీలలో కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలలో చంద్రగిరి శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ కటా, కుమితె విభాగాలలో 25 మంది విద్యార్థులు పాల్గొనగా 3 బంగారు పథకాలు, 6 వెండి పథకాలు, 16 రజిత పథకాలు సాధించారు. వీరి విజయానికి కృషి చేసిన మాస్టర్ శివకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ సురేష్ మరియు కరస్పాండెంట్ బి.వి.కృష్ణారెడ్డి విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మా అకాడమీ విద్యార్థులు క్రీడల్లో అనేక పథకాలుసాధించడానికి శిక్షణ ఇస్తున్నట్లు బి.వి.కృష్ణారెడ్డి తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి : జడ్పీ సిఈఓ

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో గ్రామ సర్పంచ్‌లకు , పంచాయతీ కార్యదర్శులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ సిఈఓ రామ్మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు దృష్టి సారించాలని తెలిపారు. సర్పంచ్ లు , పంచాయతీ కార్యదర్శులు పరస్పర అవగాహన కు వచ్చి ప్రణాళికలు తయారుచేసుకొని గ్రామాల్లో మంజూరైన నిధులను సక్రమంగా వినియోగించి గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించాలని పేర్కొన్నారు.అనంతరం పలు సూచనలు , సలహాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మధుసూదన్ రావు, డి.ఎల్.పి.ఓ వెంకట రమణ , గ్రామ సర్పంచ్‌లు , కార్యదర్శులు , తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలం కృష్ణజన్మాపురం రెవిన్యూ గ్రామం నందు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం జరిగింది. వరి సాగులో సాంకేతిక పద్ధతులు, మంచి యాజమాన్య పద్ధతులు, పొలంబడి, విత్తనశుద్ధి నుండి పంట కోత వరకు చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షల హెల్త్ కార్డుల పంపిణీ, సిఫారసు చేసిన మోతాదు మేరకు ఎరువులు వాడకం, సేంద్రియ వ్యవసాయం, ఈ పంట నమోదు, పంటల భీమా, సూక్ష్మ పోషకాలు గురించి చిత్తూరు జిల్లా వ్యవసాయ అధికారి . మురళీకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఏ డి ఏ ఉమా, వ్యవసాయ అధికారి వి.మాధవి, పశుసంవర్ధక శాఖ, మార్కెటింగ్ శాఖ ఉద్యానవన శాఖ, అటవీశాఖ అధికారులు, గ్రామ రైతన్నలు పాల్గొన్నారు.

ఏడు గంగల జాతర ప్రశాంతంగా నిర్వహిస్తాం: డిఎస్పి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో వచ్చే నెలలో జరుగనున్న ఏడుగంగల జాతరను ప్రశాంతంగా నిర్వహిస్తామని డీయస్పీ నరసింహమూర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం పాత్రికేయులకు తన సందేశం పంపారు. శ్రీకాళహస్తిలో ఏడు గంగల జాతర సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందంటూ కొందరు సామాజిక మాధ్యామాల్లో చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. శ్రీకాళహస్తిలో జరిగే ఏడుగంగల జాత రకు సంబంధించి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు తమకు నిత్యం సూచనలు ఇస్తున్నారన్నారు. తాము కూడా ఈ జాతర ఎలా చేయాలో అనే అంశంపై తగిన ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నా మన్నారు. తాను ఇప్పటికే శ్రీకాళ హస్తి పోలీసులతో చర్చించానని కూడా డీయస్పీ నరసింహమూర్తి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏడు గంగల జాతర ప్రశాంతంగా నిర్వహించడానికి శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ గోపి తగిన కసరత్తు చేస్తున్నారన్నారు. జాతర కమిటీలకు సంబంధించి తాము సమగ్ర సమాచారం సేకరించా మన్నారు. జాతర కమిటీలో ఎవరెవరు ఉన్నారు..? వారి గత చరిత్ర ఏమిటి అనే విషయాలు సేకరిస్తున్నా మన్నారు. జాతర సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించడానికి ఎవరు ప్రయత్నించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుం టామని డీయస్పీ నరసింహమూర్తి హెచ్చరించారు. ఏడు గంగల జాతరపై రాజకీయ పార్టీల నేతలు చేస్తున్న ప్రకటనలు కూడా తాము పరిశీలిస్తున్నా మన్నారు. ఏడు గంగల జాతరకు రాజకీయాలతో ముడి పెట్టవద్దని ఆయన సూచించారు. ఎవరైనా సరే చట్టం ఉల్లంఘిస్తే పోలీసులు వారి పని వారు చేసుకు పోతారన్నారు. శాంతి భద్రతలు ఎలా అదుపులో పెట్టాలో తమకు తెలుసన్నారు. ఏడు గంగల జాతర విషయంలో మీడియా వారు సంయ మనం పాటించాలని డీయస్పీ నరసింహ మూర్తి కోరారు. ఇదే కాకు ండా వార్తలు రాసే ముందు వాస్తవాలు తెలుసు కో వడంతో పాటు... అధికారుల వివరణ కూడా తీసుకుంటే బాగుంటందని ఆయన అభి ప్రాయ పడ్డారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఎవరైనా ప్రజలు, మతాలు, వర్గాలు, కులాల మధ్య విద్వేషం సృష్టించడానికి ప్రయ త్నిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇది గమనించి పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఏడు గంగల జాతర ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డీయస్పీ నరసింహమూర్తి కోరారు. ఈ అంశంపై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తు న్నామన్నారు. ఇది గమనించి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పారిశుధ్య మెరుగుకు అందరి కృషి అవసరం

\- ఎంపీడీవో చంద్రమౌళి

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రతి గ్రామపంచాయతీలో సంపూర్ణ పాదశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపీడీవో టి.చంద్రమౌళి అన్నారు. మంగళవారం అన్నారు, అమ్మపల్లి పంచాయితీలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ ముఖ్యంగా ఎస్సీ,ఎస్టి, కాలనీలలో మురికి దిబ్బలు, ముళ్ల పొదలు, డ్రైనేజీ కాలువలు శుభ్రపరచి, చెత్త చెదారాలు తొలగించాలని, నీటి ట్యాంకులలో క్లోరినేషన్ తాగేటి పైపులైను ఎప్పటికప్పుడు రిపేర్లు చెయ్ పనులను సర్పంచులు సమన్వయంతో గ్రామపంచాయతీ కార్యదర్శి చేపట్టాలని తెలిపారు. పారిశుధ్య పనులలో భాగంగా విధిగా ఏఎన్ఎం, ఇంజనీ రింగ్ అసిస్టెంట్, మహిళా పోలీసులు హాజరుకావాలని ఆదేశించారు. ఈవో నాగరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ధనశేఖర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

: ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఇలపా నాగేంద్రబాబు

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా ఆటో కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఇలపా నాగేంద్రబాబు కోరారు. మంగళవారం మార్కెట్ సెంటర్ వద్ద కొణెంబట్టు ఆటో స్టాండ్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగం తర్వాత చదువుకున్న యువతకు అతిపెద్ద ఉపాధి రంగంగా ఉన్న ఆటో కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడం ద్వారానే వారి సమస్యలు పరిష్కరించగలరన్నారు. 60 సంవత్సరాల నిండిన ఆటో కార్మికులకు పెన్షన్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని, 0 వడ్డీకే ఆటో కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజ కవర్గ కార్యదర్శి సి.సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కత్తి రవి, ఎఐటియుసి నియోజకవర్గ గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో... అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు మంగళవారం కార్తీక మాస విశిష్టతను పురస్కరించుకొని వల్లెంకొండ సురేష్ దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ కార్తీకమాసంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా వృద్ధులకు అన్నదా నం చేయడం చాలా సంతోషకరమని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి.చంద్రశేఖర్, రాము, కె.ఆర్.ఏం,కోటవెంకటేశ్వర్లు,సర్విశెట్టి నాగరాజు,నాగేంద్ర,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మిన్నల రవి



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరుగా శ్రీకాళహస్తికి చెందిన మిన్నల రవిని నియమించారు. మిన్నల రవి గతంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం వైస్ ఛైర్మన్‌గా పని చేశారు. ఇంతకాలం ఆయన తెలుగుదేశం పార్టీలో వన్నెకుల క్షత్రియ సాధికార సమితి సభ్యులుగా ఉండేవారు. అదేవిదంగా క్లసర్ ఇన్ఛ్ ఛార్జి బాధ్యతలు కూడా చూశారు. 2019 తరువాత ఐదేళ్ల పాటు టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మిన్నల రవి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు. వైసీపీ వారు ఈయనపై అక్రమ కేసులు బనాయించినా భయపడలేదు. తెలుగుదేశం పార్టీకి, బొజ్జల కుటుంబానికి ఎంతో నమ్మిన వ్యక్తిగా మిన్నల రవి పేరు సంపాదించుకున్నారు. కష్ట కాలంలో టీడీపీకి అండగా నిలిచిన మిన్నల రవికి అధిష్టానం సరైన గుర్తింపు ఇచ్చింది. వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరుగా నియమి ంపబడిన మిన్నల రవిని పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు. వన్నెకుల క్షత్రియ కార్పొరే షన్ రాష్ట్ర డైరెక్టరుగా నియమించడానికి సహకరించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి మిన్నల రవి కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా రేణిగుంట మండలానికి చెందిన పి.చిన్నారెడ్డి, చర్లోపల్లి సుబ్రహ్మణ్యంను కూడా వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లుగా నియమించారు. ఈ కమిటీలో శ్రీకాళహస్తి నుంచి మొత్తం ముగ్గురికి చోటు లభించింది.

శ్రీసిటీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో

ముగిసిన భాగవత సప్తాహ మహోత్సవం

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో చేపట్టిన భాగవత సప్తాహ మహోత్సవం మంగళవారం ముగిసింది. శ్రీసిటీ శ్రీవాణి సౌజన్యంతో భాగవత భక్త సమాజ సభ్యులు ఈ నెల 6న ఆలయ ఆవరణలో భాగవత సప్తాహ మహోత్సవం ప్రారంభించారు. బయపు రెడ్డి, ఎస్.రామ సుబ్బారెడ్డి నేతృత్వంలో 12 మంది బృంద సభ్యులు వారం రోజుల పాటు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో 12 స్కంధాలతో కూడిన 335 అధ్యాయాలు, 18 వేల భాగవత శ్లోకాలను పఠనం గావించి, మంగళవారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలతో కార్యక్రమం పూర్తిచేశారు. ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జన చేసే క్రమంలో భాగవత వైశిష్ట్యాన్ని వివరిస్తూ రాష్ట్రమంతటా ప్రతినెలా భక్తులు కోరిన చోట ఈ భాగవత భక్త సమాజ బృందం వారు భాగవత సప్తాహ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. చివరిరోజు కార్యక్రమంలో పాల్గొని, భాగవత భక్త సమాజ బృందానికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీలో శ్రీమద్భాగవత సప్తాహం చేయడం మన సమాజానికి అత్యంత ప్రయోజనకరమైన యజ్ఞం వంటిదని, మొత్తం బృందం యొక్క దైవిక ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. భాగవత భక్త సమాజ సభ్యులను శాలువాలతో సత్కరించి, స్వామివారి తీర్థ, అన్న ప్రసాదాలను అందచేశారు. చిన్మయ విద్యాలయ విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు చివరిరోజు భాగవత సప్తాహంలో భగవద్గీత పఠనం చేయడంతో పాటు శ్రీవేంకటేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్రీసిటీ ప్రతినిధులు మధు రెడ్డి, పి.బి.ఎస్.శాస్త్రి,పల్లేటి బాలాజీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర- వరదయ్య పాలెం : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జగన్నాథం డిమాండ్ చేశారు. మంగళవారం నాడు వరదయ్య పాళెం మండలంలో వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు- సమస్యల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీ ఉన్నత పాఠశాల, బత్తల వల్ల నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ పిఆర్సి కమిటీ నియామకాన్ని వెంటనే చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లోఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి దేవేంద్ర పెరిమిడి,శ్రీకాళహస్తి డివిజన్ కన్వీనర్ వూడి సుధాకర్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆదిశేషయ్య, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు చింపిరి శ్యామసుందర్, మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పిట్టి చెంగయ్య, వెంపల్ల చిన్నయ్య, సూరిబాబు, పరందామయ్య, రంగనాథ్ ,వెంకటేశ్వర్లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ సమావేశం

విశాలాంధ్ర - వి.కోట: మండలంలో ఈ నెల పదమూడవ తేది బుధవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం చే 18 వ బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్లు ఏపివో అశోక్ రెడ్డి తెలిపారు. మార్చి ముప్పై ఒకటి 2023 నుండి ఏప్రిల్ ఒకటి 2024 వరకు జరిగిన పనులపై ఈ నెల ఒకటో తేదీ నుండి పన్నెండో తేదీ వరకు సామాజిక తనిఖీ బృందం చేపట్టిన వివిధ అంశాలపై పదమూడవ తేది బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనం లో బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్న ఆయన కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు, మేట్లు, కూలీలు పాల్గొనాలని కోరారు.

సచివాలయ భవనాన్ని

ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి



విశాలాంధ్ర-వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలంలోని ఇందిరానగర్ పంచాయతీ నందు నూతన సచివాలయం భవనమును ప్రారంభించాలని తిరుపతి జిల్లా గ్రామ పంచాయతీ అధికారిణి సుశీల దేవికి, ఇందిరా నగర్ కు చెందిన గుత్తి త్యాగరాజు, ఆడిపూడి సుదర్శనం రెడ్డి లు కలెక్టర్ కార్యాలయం నందు వినతిపత్రం సమర్పించారు. ఇందిరానగర్ లోని ప్రస్తుత సచివాలయ భవనం నందు, సచివాలయ సిబ్బంది, సచివాలయానికి వచ్చే ప్రజలు సరైన సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారని జిల్లా పంచాయతీ అధికారిణి దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరానగర్ ప్రజల సౌకర్యార్థం వీలైనంత త్వరగా భవన ప్రారంభానికి కృషి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

26న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు యస్. నాగరాజు పిలుపు

విశాలాంధ్ర -చిత్తూరు : కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26వ తేదీన కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం చిత్తూరు ఎస్టియు కార్యాలయంలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం సుగుణ అధ్యక్షతన జరిగింది.సమావేశంలో ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు కార్మిక వర్గం అనేక ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను ,హక్కులతో పాటు 44 కార్మిక కోడ్ లను 4 కోడ్ లు గా కుదించడం దుర్మార్గపు చర్య అని వాపోయారు మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతు,కార్మిక, మహిళా , దళితుల, విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోక పోగా దేశంలో ఉన్న కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ లాభాల బాట లో నడుస్తున్న ప్రభుత్వ సంస్థలన్నింటినీ ప్రైవేటు పరం చేయడానికి ఆదాని అంబానీ లకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని కార్మిక వర్గానికి పిలుపు ఇచ్చారు కేంద్ర ట్రేడ్ యూనియన్లు , రైతు సంఘాలు ,ప్రజా సంఘాలు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నవంబర్ 26న జరిగే చిత్తూరు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సమావేశంలో ఏఐటియుసి నగర కార్యదర్శి దాసరి చంద్ర ,వర్కింగ్ ప్రెసిడెంట్ కె రమాదేవి, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు వి దామోదరం, పి రఘు, చిత్తూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుగుణ, జయశంకర్, రమణి, సురేష్, ఈశ్వరన్, సుకన్య, బుల్లెమ్మ, వినాయకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ నేత లక్కమనేని మధు జన్మదిన వేడుకలు

పలుచోట్ల అన్నదానం - ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ నాయకులు లక్కమనేని మధుబాబు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. టీడీపీ శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభి లాషుల నడుమ అత్యంత వేడుకగా ఈ వేడుకలు నిర్వహించారు. తొలుత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకుని వేదపండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. తర్వాత నేరుగా పీవీ రోడ్డులోని కార్యాలయానికి చేరుకున్న మధుబాబుకు అభిమానులు, టీడీపీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఇక్కడ భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని వెల్లం పాలెం, బహుదూర్ పేట, రామసేతు వంతెన తదితర ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. సాయంత్రం గాలి గోపురం సమీపంలో మిత్రులు, శ్రేయోభిలాషులు అభిమానుల మధ్య భారీ కేక్ కటింగ్ నిర్వహించారు.ఇదిలా ఉంటే అభిమానులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అందించారు. అలాగే అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చరవాణి ద్వారా మధుబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జనసేన నాయకులు, పలువురు స్థానిక టీడీపీ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కన్నలి ప్రతాపరెడ్డి, కన్నలి ప్రవీణ్ రెడ్డి, శ్రీకాళహస్తి జడ్పిటిసి కాపీరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటాచలం, మాజీ కౌన్సిలర్ రవీంద్రబాబు, ఉన్నం ప్రసాద్, నవీన్, వంశి, సోము, భార్గవ్, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు

వెలంపాడు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం వెలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల సత్యవేడులో జరిగిన రగ్బీ అంతర్ జిల్లాల మధ్య జరిగిన పోటీలలో అండర్ 14 విభాగం లో ఎం. విష్ణు, వి. చాముండేశ్వరి, అండర్-17 విభాగంలో కె. సుబ్రహ్మణ్యం, కె.దివ్యలు పాల్గొన్నారు. ఈ పోటీల్లో వారు ఉత్తమ ప్రతిభ కనబరిచడంతో రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. వెలంపాడు ఉన్నత పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి జట్టుకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు మునిరేణుక, ఉపాధ్యాయులు చంద్రయ్య, జనార్థన్ సరిత, సుబ్రహ్మణ్యం, కామేశ్వరి, సుధాబాయ్, భ్రమరాంబలు విద్యార్థులను అభినందించారు.

పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

ఘనంగా అంతర్జాతీయ అకౌంట్ దినోత్సవం

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని వాణిజ్య విభాగం అధిపతి డాక్టర్ దేవకీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ అకౌంట్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అకౌంటింగ్ రంగంలో అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. అలాగే వ్యాపార రంగంలో పునరావృతమైయ్యే మానవ లోపాలను నివారించడానికి, పారదర్శకతకు, ఉత్పాధికతను పెంచడానికి అకౌంట్స్ చాలా అవసరం అన్నారు. అందువల్ల విద్యార్థులు అకౌంట్స్ పై పట్టు సాధిస్తే అపారమైన ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అనంతరం విద్యార్థులకు అకౌంట్స్ పై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. వాసవి, డాక్టర్ తిరుమలయ్య, డాక్టర్ గంగయ్య.డాక్టర్ శీనివాసులు,లక్ష్మిబాయి, జ్యోతి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్టీల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

గిరిజన సంక్షేమానికి రూ.7,557 కోట్లు కేటాయించడంపై హర్షం ఎస్టీసెల్ తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు సుబ్బయ్య

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎన్డీఏ ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన 2024-2025 బడ్జెట్లోఎస్టీల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, గిరిజన సంక్షేమానికిరూ.7,557 కోట్లు కేటాయించడంపై ఎస్ టి సెల్ తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు సుబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎస్టి సెల్ తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు సుబ్బయ్య పార్టీ శ్రేణులతో, గిరిజనులతో కలసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పర్యాయం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్టీల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి గిరిజన సంక్షేమానికి రూ.7,557 కోట్లు కేటాయించి, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, గిరిజనులకు అందుబాటులో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్, ఆర్.టి.ఎఫ్, ఎం.టి.ఎఫ్, విదేశీ విద్యానిధి పథకాల అమలు, గిరిజనుల ఆరోగ్య సంరక్షణకు ఈ బడ్జెట్ తో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పడం ఓ గిరిజనుడుగా తాను హర్షం వ్యక్తం చేస్తున్నానన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో గిరిజనులను పట్టించుకున్న దాఖలాలు లేవని, అయితే నేడు తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. గిరిజనుల అభ్యున్నతికై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి తిరుపతి జిల్లా గిరిజనుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

చదువుకున్న బడికి శాశ్వత సహకారం

విశాలాంధ్ర - వి.కోట: బడి తనకు విద్యా బుద్ధులు ఇచ్చింది. ఆ బడికి తనూ ఏదో ఒకటి ఇవ్వాలని అనుకున్నాడు. ఆలోచించాడు ఆ బడిలో విద్యార్థులకు తాగునీటి అవసరం ఉందని గమనించాడు. ఆ బడికి మినరల్ వాటర్ అందించాలను కున్నాడు వెంటనే కార్యరూపం దాల్చాడు. గత ఐదు సంవత్సరాలుగా నిర్విరామంగా మినరల్ వాటర్ అందిస్తూనే ఉన్నాడు. ఇంతకూ అసలు విషయం. మండలానికి చెందిన సామాజిక కార్యకర్త ఎం.డి. హెచ్. పవన్ తాను చదివిన కరిప్పల్లి గ్రామంలోని బడికి తన వంతు సహకారంగా విద్యా బుద్ధులు నేర్పిన రుణం తీర్చుకోడానికి ఆ బడికి ఆర్ఓ వాటర్ ను అందిస్తున్నారు. నెల నెల నీళ్లకు అయ్యే ఖర్చు లను నేరుగా బడి ప్రధానోపాధ్యాయులు కు అందిస్తుంటారు. ఇందులో భాగంగానే గత అక్టోబర్ నెల బిల్ అమౌంట్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్ర రావు కు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.

అంగన్వాడి హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి: సిడిపీవో

విశాలాంధ్ర - వి.కోట: అంగన్వాడీ సహాయకురాలుగ పనిచేసేందుకు ఆశక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని బైరెడ్డిపల్లి క్ష సిడిపీవో అరుణశ్రీ తెలిపారు. వి.కోట మేజర్ పంచాయతీ పరిధిలోని గాండ్లపల్లి, పాపేపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో ఖాళీ గా ఉన్న పోస్టులకు దరఖాస్తులు చేసుకునే వారు విద్యార్హత పదవ తరగతి కలిగిఉండాల్సారు. అలాగే స్థానికంగా ఉండే వివాహితులుగా ఉండాలన్నారు. పై అర్హతలు కలిగి ఉండి ఓపెన్ క్యాటగిరి పోస్టులకు దరఖాస్తులు ఈ నెల పదమూడవ తేదీ నుండి 22 వ తేది సాయంత్రం 5 గంటల లోపు బైరెడ్డిపల్లి లోని కార్యాలయం లో అందజేయాలన్నారు.

సురుటుపల్లి శ్రీవాల్మీకేశ్వరస్వామికి 15న అన్నాభిషేకం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లెలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో శ్రీమరగదాంబిక వాల్మీకేశ్వర స్వామికి నవంబర్ 15వ తేదీన అన్నాభిషేకం నిర్వహిస్తున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారిణి లత పేర్కొన్నారు. ఆలయంలో నవంబర్ 15 తేదీ శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటలకు వాల్మీకేశ్వరస్వామి వారిని అన్న ప్రసాదంతో అలంకరించడం జరుగుతుందన్నారు. అలంకరణ అనంతరం స్వామి వారికి విశేష పూజలు మహాహారతి ఇవ్వనున్నట్టు ఆమె వివరించారు. సాయంత్రం 6 గంటల నుంచి ఏడు గంటల వరకు అన్న ప్రసాదంతో అలంకరించిన శ్రీవాల్మీకేశ్వరస్వామి వారిని భక్తులు దర్శించుకోవడానికి అనుమతి ఇస్తామన్నారు. తదనంతరం అన్నప్రసాదాన్ని నీటిలో కలిపి ఆలయాన్ని సందర్శించిన భక్తులందరికీ ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్నాభిషేక కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనాలని ఆమె కోరారు.

హిందీ బోధించు ఉపాధ్యాయుల

శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డిఈఓ

విశాలాంధ్ర -పుత్తూరు : జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి హిందీ నూతన పాఠ్యపుస్తకాలపై, హిందీ బోధించు ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమానికి జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి కె. వి. ఎన్.కుమార్ విచ్చేసి నూతన పాఠ్యపుస్తకంలోని కఠిన అంశాలను విద్యార్థులకు సులువుగా బోధించుట గురించి, వివరించారు. అలాగే ప్రశ్నాపత్రంలో వచ్చిన మార్పులను వివరించి, విద్యార్థుల మార్కుల ఉన్నతికై తగిన సూచనలు సలహాలను ఉపాధ్యాయులకు తెలియజేశారు. అలాగే పదవ తరగతి అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థాయిలో ఉంచాలని ఆదేశించారు. బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనము, విద్యార్థుల హాజరును పరిశీలించారు. పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా బోధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెస్లింగ్ 53 కేజీ ల విభాగంలో

బంగారు పతకం సాధించిన కెఆర్‌సి కళాశాల విద్యార్థిని

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని డాక్టర్ కేఆర్‌సి విద్యాసంస్థల్లో డిగ్రీ చదువుతున్న రేణిగుంటకు చెందిన కేఎస్ హర్షితకు రాష్ట్ర స్థాయిలో జరిగినటువంటి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ డిస్టిక్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్, అనంతపూర్ లో నిర్వహించిన సీనియర్ ఉమెన్ 53 కేజీస్ విభాగంలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించింది. జాతీయ స్థాయిలోను బంగారు పతకం సాధించాలని కోరుకుంటున్నాము అని కళాశాల యాజమాన్యం తెలిపారు. పథకం సాధించిన శుభ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పి ముని రెడ్డి ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి మరియు విద్యార్థిని, తల్లిదండ్రులు శుభాభినందనలు తెలియజేశారు.

నిరంతర పారిశుద్ధ్య పనులతో మండలం పరిశుభ్రత

విశాలాంధ్ర-పెద్దపంజాణి : మండలంలో అన్ని పంచాయతీ గ్రామాల్లో నిరంతర పారిశుద్ధ పనులు చేపట్టడం వల్ల మండలం పరిశుభ్రత సంతరించుకుంటుందని ఎంపీడీవో బాలాజీ అన్నారు. మంగళవారం మండలంలోని లింగాపురం, అమ్మరాజుపల్లి, ముదరంపల్లి గ్రామపంచాయతీలలో ఎంపీడీవో బాలాజీ పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. పంచాయతీ విస్తరణ అధికారి శారదాదేవి శంకర్రాయలపేట, నిడిగుంట, అమ్మరాజుపల్లి పంచాయతీలలో పనులను పరిశీలించారు. పంచాయతీలు జరుగు తున్న పారిశుధ్య పనులను పరివేక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ పనులను గ్రామపంచాయతీ సర్పంచుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది నిర్వహించాలని అన్నారు. అంటు వ్యాధుల నివారణా చర్యలలో భాగంగా, అంటువ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ అన్ని గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టాలనే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మండలంలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను ఎంపీడీవో బాలాజీ, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ప్రతిభావంతులకు యూడిఐడి రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని ఎంపీడీవో బాలాజీ సూచించారు. మండలంలో జరుగుతున్న యూడిఐడి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు.

నేడు హిమజ కాలేజీలో ప్లేస్మెంట్ డ్రైవ్

విశాలాంధ్ర - పుత్తూరు : స్థానిక పుత్తూరు పట్టణంలో హిమజ డిగ్రీ కాలేజ్ నందు ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన డ్రైవ్‌లో 28 మంది ప్లేస్మెంట్స్ సాధించినట్లు కళాశాల చైర్మన్ ఎం సురేంద్ర రాజు తెలిపారు. ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీ హెచ్ఆర్ సుమిత్ జాన్ మరియు అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ ఎన్ లోకనాథం రెడ్డి, మరియు వైస్ ప్రిన్సిపాల్ ఆర్ పురుషోత్తమరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికే రీ సర్వే గ్రామసభలు

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో రైతులకు ఏర్పడిన సమస్యలను పరిష్కరించడం కోసమే రీ సర్వే గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఆర్ఎస్‌డిటి అబ్దుల్ అన్నారు రైతులకు ఏర్పడిన సమస్యలను అర్జీల ద్వారా తెలియజేస్తే రైతులకు న్యాయం చేస్తామని ఆయన అన్నారు. మంగళవారం నాడు నెల్లేపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద జిల్లా యాదవ సాధికారిక సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ సర్పంచ్ గంగయ్య ఆధ్వర్యంలో రీ సర్వే గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం భూ సర్వే పేరుతో దౌర్జన్యంగా భూ అక్రమాలకు పాల్పడ్డారని తద్వారా నిజమైన రైతులకు అన్యాయం జరిగిందని అందుకే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే వీటిపై విచారణ చేసి నిజమైన రైతులకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతోనే గ్రామసభలు నిర్వహించి రీ సర్వే చేపట్టారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా కూటమి ప్రభుత్వం వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేర్ సునీత సచివాలయ సర్వేర్ మధు వీఆర్వో లోకనాథం దేవరాజులు తదితరులు పాల్గొన్నారు.

డివి సత్రంలో జోరుగా వర్షం

విశాలాంధ్ర-దొరవారిసత్రం: బంగాళఖాతంలో ఏర్పడిన వాయిగుండం ప్రభావంతో రెండు రోజులు నుండి భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దొరవారిసత్రం మండల పరిధిలోని గ్రామాల్లో కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగి పొరులుతున్నాయి. మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న చెరువులు వర్షపు నీరుతో కళకళలాడుతున్నాయి. దీనికితోడు గ్రామాలోని మెట్ట పాంత్రంలో వేసిన ఎల్డీ పంట రైతులకు ఈ వర్షం బాగా ఉపయోగపడుతుందన్నారు. వరి పంట నాట్లు వేయటకు రైతులు సిద్ధం అవుతున్నారు. డివి సత్రం మండల పరిధిలోని మోదుగులపాళ్లెం, తల్లంపాడు, లింతంపాడు, తనయాలి, బుదూరు, ఉచ్చూరు,వెదురుపట్టు,వేణుంబాక తదితర గ్రామాల్లో ఇప్పటికే వరినాట్లును వేస్తున్నారు.

వీరభద్రుని ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర- గూడూరు : గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో కొలువై ఉన్న శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానంలో అన్నదానంలో మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా మారంరెడ్డి వెంకటలక్ష్మి, నారాయణల జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీహరి రెడ్డి, రత్నమ్మ దంపతులు వ్యవహరించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

విద్యార్థులందరికీ అపార్ 12 అంకెల గుర్తింపు వ్యవస్థ: ఎంఇవో

విశాలాంధ్ర-కార్వేటినగరం : భారతదేశంలోని విద్యార్థులందరి కోసం రూపొందించిన ఐడిన 12 అంకెల గుర్తింపు వ్యవస్థ అపార (ఆటోమేటిక్ పర్మెంట్ అకాడమీ అకౌంట్ రిజిస్ట్రే) విద్యార్థుల అకాడమీ పూర్వకచని ట్రాక్ చేయడానికి వారు అభ్యసన ప్రయాణంలో వారి విద్యను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడే విద్యార్థుల కోసం ప్రత్యేక ఐడిని సృష్టించాల్సిన అవసరాన్ని 2020 జాతీయ విద్యా విధానం తెలియజేసిందని ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాల నుండి డిపిజి వరకు చదివే విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేందుకు మంగళవారం హెచ్ఎంలతో, ఎమ్మార్సీ భవనంలో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించిన ఆధార్ నందు వివరాలు తప్పనిసరిగా నమోదు, డిక్లరేషన్ ఫామ్ లో నింపి ఎంపీడీవో సంతకంతో ఆధార్ సెంటర్లో సరి చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఆపార్ జనరేట్ చేసే విషయంలో విద్యార్థుల యొక్క పేరు పుట్టిన తేదీ సరిచూసుకొని నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఇవో మనోజ్ కుమార్,హెచ్ఎంలో పాల్గొన్నారు.

భక్తులను ఆకట్టుకున్న అంబలం పూజ

విశాలాంధ్ర -పెనుమూరు: మండలంలోని హరిహర పురం అయ్యప్ప స్వామి దేవాలయం నందు సోమవారం రాత్రి భక్తులను ఆకట్టుకుంది. అంబలం పూజ ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త రవీంద్ర గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోపిరెడ్డిపల్లి కొండమీద అయ్యప్ప స్వామి దేవాలయం నందు అంబలం పూజకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అయ్యప్ప స్వాములు అయ్యప్ప భజనలతో తిలకించారన్నారు. ఈ పూజకు దేవాలయం పేట సుధాకర్ వర్మ స్వామివారి బృందం తూర్పుపల్లి స్వాములు. రాసపల్లి స్వాములు, కనికాపురం స్వాములు అందరూ కలిసి ఘనంగా భజనలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కండిగ మధుసూదన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు దాతలుగా పాల్గొన్నారు.

నిర్వాకోట గ్రామంలో పారిశుద్ధ్యం పనులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని నీర్వా కోట గ్రామంలో మంగళవారం సర్పంచ్ ఆరణి విద్యానాథరెడ్డి సీజనల్ వ్యాధులు వ్యాపించ కుండా వీధుల్లో బ్లీచింగ్ చల్లించి, శానిటేషన్ చేయించారు. కురుస్తున్న వర్షాల నీరు వీధులలో నీళ్లు నిలిచిపోవడంతో, డయేరియా, మలేరియా, సీజనల్ జ్వరాలు రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పారిశుధ్య పనులు చేయించారు.వాటర్ ట్యాంకులు ఎప్పటి కప్పుడు పారిశుధ్య పనులు చేపడుతున్నారు. పంప్ ఆపరేటర్ చంద్రయ్య, రాజగోపాల్ పారిశుధ్య పనులు చేపట్టారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న వైసిపికి గుణపాఠం చెబుతాం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కూటమి నాయకులు మంగళ వారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపిమండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడుతూ మొన్నటికి మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీని ప్రజలు ఇంటికి పంపిన ఇంకా బుద్ధి రాలేదన్నారు వారు ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు సంక్షేమ పథకాలు అందించకుండా ఎప్పటికప్పుడు ప్రజలపై తప్పుడు కేసులు పెడుతూ ప్రజా సంపదను దోచుకుంటూ కక్ష సాధింపు కార్యక్రమాలు చేపట్టడం వలన వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టి దించేయడం జరిగిందన్నారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత గ్యాస్ గాని నిరుద్యోగులకు డీఎస్సీ ప్రకటన గాని రైతుల సంక్షేమం కోసం భూవ్యతిరేక జీవో రద్దు చేయడం గాని వితంతువులు వికలాంగులకు వృద్ధులకు పెన్షన్ పెంచి ఇవ్వడం గాని ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజ మన్ననాలు పొందామన్నారు. అలాగే మండల అభివృద్ధి లో భాగంగా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కొరకు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామాలకు నిధులు ఏర్పాటు చేయడంతో ఆ నిధుల ద్వారా గ్రామాల అభివృద్ధికి మేము కృషి చేస్తుంటే పనులు జరగకుండా వైసిపి నేతలు అడ్డు తగులుతున్నారన్నారు. మండల అభివృద్ధిలో భాగంగా మండల సమావేశంలో అన్ని పనులకు మండల సభ్యులు ఆమోదం తెలుపుతుంటే కొంతమంది వైసీపీ నేతలు కక్షత పూరితంగా మండల అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. ప్రతిపక్ష హోదా లేని వైసిపిపార్టీ నాయకులు ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేసి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని కోరుతున్నామన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అన్యాయంగా అక్రమంగా అప్పటి ప్రతిపక్ష పార్టీ నాయకులమైన మా నామినేషన్లు చించివేసి అడ్డదారిలో ఎంపీపీ జడ్పిటిసి సర్పంచులు ఎంపీటీసీలుగా నామినేటెడ్ అయినవారు ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. వీరికి త్వరలోనే గుణపాఠం చెప్పి మండల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి.వి.రెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు విరుపాక్షి ప్రసాద్ స్వామి రెడ్డప్ప యాదవ్ మోహన్ రెడ్డి గంగాధర్ షమీ పతి యాదవ్ కృష్ణా నాయక్ భీముగనపల్లి రమణ బొట్టు శ్రీనివాసులు వెంకటరమణ గంగరాజు హరి రాంబాబు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఈ బడ్జెట్‌తో రాష్ట్రం మరింత అభివృద్ధి

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని టిడిపి పార్లమెంట్ టిఎన్టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ముందు చూపుతో అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చేలా ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారని ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అములుకు బడ్జెట్లో పెద్ద పేట వేసారని ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీలకు టిడిపి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు ప్రజలకు ఇచ్చిన మాటను నిలుపుకోవడం కూటమి ప్రభుత్వం కే సాధ్యమన్నారు.

జనన ధ్రువీకరణ పత్రాల జారీలో అలసత్వవద్దు

విశాలాంధ్ర - పెద్దపంజాణి : విద్యార్థులకు అవసరమైన ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాల జారీలో ఆధార్ కరెక్షన్స్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అలసత్వం వహించవద్దని ఎంపీ డీవో బాలాజీ అధికారు లను ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో హెడ్మాస్టర్లకు, సచివాలయ ఉద్యోగస్తులకు,డిజిటల్ అసిస్టెంట్లకు, పంచాయతీ కార్యదర్శులకు ఆన్లైన్ ద్వారా నిర్వహిం చిన అంతర్జాల సమావేశంలో ఎంపీడీవో బాలాజీ సూచించారు. ఆధార్ కేంద్రాల్లో విద్యార్థులకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని, విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి ఎలాంటి అసౌకర్యం కలగజేయ కుండా చర్యలు తీసుకోవాలని ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశించారని ఎంపీడీవో తెలిపారు.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పునరావాస కార్యక్రమంలో తనిఖీలు

విశాలాంధ్ర-పుత్తూరు : పాన్ ఇండియా రెస్క్యూ పునరావాస కార్యక్రమం లో భాగంగా మంగళవారం పుత్తూరు కార్మిక శాఖ అధికారి హేమాచారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో తిరుపతి రోడ్డు, బజారు వీధిలో షాపుల్లో నిర్వహించారు. ఇద్దరి బాల కార్మికులను గుర్తించి 14 సంవత్సరాలు లోపు ఉన్న వారిని పనిలోకి పెట్టుకుంటే చట్టపరమైన నేరమవుతుందని తెలిపారు. అదేవిధంగా 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు లోబడిన వారికి కూడా జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కార్మిక శాఖ అధికారి శ్రీమన్నారాయణ, ప్రవీణ్ కుమార్, రాజయ్య, కోర్టు సిబ్బందులు కార్మిక శాఖ సిబ్బందులు పాల్గొన్నారు.

ఆర్వీఎం, కేకేసీ కళాశాలల గుర్తింపును రద్దుచేయాలి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఎస్వీ యూనివర్సిటీ రిజిస్టర్ భూపతి నాయుడుకి మంగళవారం లా సెట్ మొదటి విడత కౌన్సిలింగ్ లో విద్యార్థుల నుండి అత్యధిక ఫీజులు వసూలు చేసిన ఆర్వీఎం,కేకేసీ కళాశాలల గుర్తింపును రదుచేయాలని ఎన్ఎస్యుఐ, జీఎస్ఎస్,బీసీ జేఏసీ , జై భారత్ నేషనల్ పార్టీ విద్యార్థి విభాగం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున , గిరిజన నవ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు పాలిశ్య శివశంకర్ నాయక్, జాతీయ బీసీ విద్యార్థి సంఘం రాయలసీమ ఇన్చార్జ్ ఉత్తరాది విజయ్, జై భారత్ నేషనల్ పార్టీ విద్యార్థి విభాగం భార్గవ్ సాయి మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలో వున్న ఆర్వీఎం, కేకేసీ లా కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా మొదటి విడత కౌన్సిలింగ్ లో విద్యార్థుల నుండి అత్యధిక ఫీజులు వసూలు చేసారు.లాసెట్ అలాట్మెంట్ కాపీలో 14500 వచ్చి,జీరో ఫీజు చూపించిన ఒక్కొక్క విద్యార్థి నుండి రూ. 30,000/- నుండి రూ.40,000/- ఒకసారి వసూలు చేసారు.విద్యార్థులకు ఫ్రీ సీటు వచ్చినా చేర్చుకోలేదు.దీని వలన చాలామంది నిరుపేద విద్యార్థులు న్యాయ విద్యకు దూరమయ్యారు.ఈ కళాశాలలోని సీట్లను పిఆర్ఓలను పెట్టి తమిళనాడు, కర్నాటక విద్యార్థులకు లక్షలాది రూపాయలకు అమ్ముకొని న్యాయ విద్యను భ్రష్టు పటిస్తున్నారు.కావున ఆర్వీఎం, కేకేసీ లా కళాశాలలపై కఠిన చర్యలు తీసుకొని 2వ విడత లా కౌన్సిలింగ్ వెబ్ ఆప్షన్ నుండి ఆర్వీఎం, కేకేసీ ల లా కళాశాలను తొలగించాలని కోరారు.లేని పక్షంలో ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని ఏ.డి. బిల్డింగ్ ను ముట్టడిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ బాలాజీ నాయక్,అశోక్, వెంకటాద్రి, బజారంజి, తదితరులు పాల్గొన్నారు.

సారా స్వాధీనం, వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-కార్వేటినగరం: అక్ర మంగా అమ్మకానికి సిద్ధంగా ఉన్న 50 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీ.ఐ పీ.జవహర్ బాబు తెలిపారు. మంగళవారం కార్వేటినగరం ఎక్సైజ్ కార్యాలయ ఆవరణంలో ముద్దాయిని అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ పృధ్వి మాట్లాడుతూ జిల్లా డివిజన్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసా ఆచారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని రాజులకండ్రిగ దళితవాడలో దాడులు నిర్వహించి అర్జునయ్య కుమారుడు పొన్నుస్వామి ఇంటిలో అమ్మకానికి సిద్ధం చేసిన 50 లీటర్ల నాటు సారాను స్వాధీనం %×% చేసుకున్నట్లు వెల్లడించారు. ఇకపై గ్రామాల్లో నాటు సారా తయారీలు, అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని, అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

వాలంటీర్ల విషయంలో
చంద్రబాబు ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలో సిపిఐ కార్యాలయంలో వాలంటీర్ల సమావేశం జరిగింది. ఎన్నికల సందర్భంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు వాలంటీర్లకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రవి డిమాండ్ చేశారు. సీపీఐ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఎన్నికల హామీ నిలబెట్టుకుని వాలంటీర్స్‌కు న్యాయం చేయాలని, అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తున్నా 8 క్యాబినెట్ మీటింగ్స్ జరిగినా వాలంటీర్ల గురించి ఆలోచన చేయక పోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ వార్డు వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని, గ్రామ వార్డు సచివాలయాల్లో వాలంటీర్స్ చేత అటెండెన్స్ అనేది క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. వాలంటీర్స్ ను రాజకీయ పార్టీల ముసుగులో కాకుండా ఎవరు అధికారంలో ఉన్నా ప్రజలకు సేవ చేయడమే బాధ్యతను నిర్వహిస్తున్నా వాలంటీర్ల సీఎం చంద్రబాబు నాయుడు తక్షణమే బకాయిలు, గౌరవ వేతనాలు ఇవ్వాలన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్రబాబు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు శ్రీనివాసులు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బాలు ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వినోద్,బాలు తదితరులు పాల్గొన్నారు.

ఆకు ముడత తెగులుపై రైతులు ఆందోళన వద్దు: ఏవో

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : వాతావరణ మార్పులతో వరిలో ఆకుముడత చీడ పీడల సమస్య వుందని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వ్యవసాయ శాఖ అధికారి భారతి రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని వెస్ట్ వరత్తూరు, కల్లివెట్టు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించారు. అనంతరం ఆమె రైతులకు పలు సూచనలు అందించారు. వరిపైరులో ప్రస్తుతం ఆకుముడత పురుగు ఉధృతంగా కనిపిస్తోంది. పురుగు తాకిడి వల్ల రైతుల్లో ఆందోళన నెలకొందని దీని నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలియ చేశారు. ఆకుముడత పురుగు ఆశించిన పొలాల్లో నేరుగా రసాయన మందులను పిచికారి చేస్తే ఫలితం ఉండదు. కాబట్టి రైతులు మొదట తాడుతో కానీ, ముళ్ల కంపతో కాని వరిపొలంపై లాగాలి. దీంతో ముడుచుకున్న ఆకులు తెరుచుకుంటాయి. దీంతో పురుగులు బయటకు కనబడతాయన్నారు. రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు పంటల్లో సోకుతున్న తెగుళ్ళు పై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలియచేసి నివారణ చర్యలు తీసుకునే విధంగా రైతులకు తెలిపారు.

మా భూములకు హద్దులు చూపించండి

విశాలాంధ్ర -ఓజిలి: మా భూమికి హద్దులు చూపించండి అంటూ తాహసిల్దార్కి ఎల్ల సిరి చెంచయ్య మొర పెట్టుకుంటున్నారు. బాధితుడు ఇచ్చిన సమాచారం మేరకు గుర్రంకొండ గ్రామంలో తమ తండ్రి ఎల్లసిరి బుడ్డయ్యకు ప్రభుత్వం భూమి ఇచ్చి ఉంది. ఆ భూమిని భూస్వామి ఆక్రమించుకుని ఉన్నాడు. ఆ భూమికి హద్దులు చూపించి మా భూమి మాకు ఇప్పించాలని ఎల్లసిరి చెంచయ్య తాహసిల్దారుని కోరుతున్నారు.

కొల్లడంలో అక్రమంగా దాచి ఉంచిన బియ్యం పట్టివేత

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం కొల్లడం ఎస్టీ కాలనీలో అక్రమంగా దాచి ఉంచిన 72 బస్తాల రేషన్ బియ్యాన్ని శ్రీసిటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ బియ్యం నిల్వపై సమాచారం అంద`డంతో శ్రీసిటీ డిఎస్పీ పైడేశ్వర రావు ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో సోమవారం రాత్రి కొల్లడంలో దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కొల్లడం ఎస్టీ కాలనీలో నివసిస్తున్న పోలయ్య ఇంట్లో దాచి ఉంచిన 72 బస్తాల రేషన్ బియ్యం బయటపడింది. ఈ సందర్భంగా శ్రీసిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్ బివి శ్రీనివాసులు మాట్లాడుతూ అక్రమ రేషన్ బియ్యం నిల్వకు సంబంధించి కొల్లడం గ్రామానికి చెందిన రమేష్, బాలరాజును అదుపులోకి తీసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం 3600 కేజీలు ఉంటుందన్నారు. కాగా కొల్లడం గ్రామంలోని నివసిస్తున్న ముత్యాలయ్య,పోలయ్య, కన్నయ్య తదితరులు శ్రీసిటీ పరిధిలోని గొల్లపాలెం, చెరివి,చిగురుపాళ్యం,ఇరుగుళం,అల్లవారిపాలెం తూర్పు తదితర ప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని సేకరిస్తూ ఇక్కడ నిల్వ చేయడం సర్వసాధారణంగా మారిపోయింది. కొల్లడం గ్రామంలో దాచి ఉంచిన అక్రమ బియ్యం స్వాధీనంపై కేసు నమోదు చేసినట్టు సీఐ శ్రీనివాసులు చెప్పారు.నిందితులు ఇద్దరిని కోర్టులో హాజరపరచగా రిమాండ్ విధించినట్లు ఆయన వివరించారు.

ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా

ఎన్‌వీఆర్ ట్రస్ట్ అధినేత ఎన్ వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-పుంగనూరు: నియోజకవర్గానికి చెందిన ఎన్‌వీఆర్ ట్రస్ట్ అధినేత చౌడేశ్వరి దేవి ఆలయ నిర్మాణ దాత చదలవాని ఎన్ వేణుగోపాల్ రెడ్డి విజయవాడలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరి పార్టీ కండువాను కప్పుకున్నారు. మంగళవారం సొంత గ్రామం చదల గ్రామం కు రావడంతో నియోజవర్గంలోని జనసేన పార్టీ నాయకులు కార్య కర్తలు, కుల సంఘాల నేతలు కూటమి పక్ష నేతలు అందరూ ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానరించారు. ఈ సందర్భంగ ఎన్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవ చేయడం కొరకే రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విధివిధానాలు నచ్చి జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఎలాంటి అవినీతికి పాల్పడకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తూ తమ నాయకునికి మంచి పేరు తీసుకొస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత 15 ఏళ్లుగా ఎన్వీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసుకుని ట్రస్టు ద్వారా అనేకమందికి సేవా కార్యక్రమాలు అందించామన్నారు. అదే రీతిలో సేవ చేయడానికి తానెప్పుడూ ముందుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. నియోజవర్గ ప్రజలంతా తమ వెంట నడవాలన్నారు కూటమి నేతలతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ నియోజకవర్గ సమన్వయకర్త చిన్న రాయల్ మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షి శివ కుమార్ జిల్లా ప్రోగ్రాం సెక్రటరీ చైతు రాయల్ పట్టణ పార్టీ అధ్యక్షులు నరేష్ రాయల్ నరేందర్ రెడ్డి జనార్ధన్ రాయల్ బాబు చిన్న హరి నాయక్ బాలాజీ నాయక్ బొట్టు శీను వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కార్వేటినగరం : కార్వేటి నగరంలోని గ్రామదేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యంకల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలనుండి భక్తులు దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

గోపాల్ రెడ్డి పాలెంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేట మండలంలో గోపాలరెడ్డి పాలెం మరియు ఎన్వీ కండ్రిగ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకి సూళ్లూరుపేట ఏవో అనిత హాజరైనారు మరియు ఈశ్వర్, నాగరాజు, సర్పంచులు, రైతులు పాల్గొన్నారు. ఈ రెండు గ్రామాలలో సాగుచేస్తున్నారు. ఎరువులు తగినంత మోతాదులోనే వేసుకున్నట్లైతే అగ్గితెగులు రాకుండా అరికట్టవచ్చునని మరియు ముందస్తుగానే సూడోమోనస్ అనే జీవ శిలీంద్రను డిసెంబర్ మొదటి వారంలో 1 కెజీ ఒక ఎకరంకు పిచికారి చేసుకుని కూడా అగ్గితెగులు రాకుండా అరికట్టవచ్చుని సూచించారు. ప్రస్తుతం ఎన్వీ కండ్రిగ గ్రామంలో 15 రోజుల క్రితం నాటిన వరి పైరులో మరియు మండలంలో కూడా అన్ని గ్రామాలలో ఆకుముడత అంటే తెల్ల తెగులు ఎక్కువగా ఉంది. అది ఇప్పుడు పడుతున్న వర్షాలకు తగ్గిపోయే అవకాశం ఉంది. ప్రస్తుత రబీ సీజన్లో పంట వేసిన రైతులు వారి పేర్లను ఆయా సచివాలయాలకి వివరాలు ఇచ్చి పంట నమోదు చేయించుకోవాలి. ఈ వివరాల ప్రకారం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం మరియు పంటల భీమా పథకం కి వర్తిస్తుందని తెలిపారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా యానాది వెట్టు, కొప్పూరుపాడు గ్రామాల్లో పర్యటించి పంటల సాగు యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. రైతు సేవా కేంద్రాల్లోఎరువులు తనిఖీ చేసి రైతులకు పంపిణీ చేశారు. ఇప్పటివరకు మండలంలోని రైతు సేవా కేంద్రాలకు 196.6 మెట్రిక్ టన్నుల ఎరువులు రావడం జరిగింది అందులో 151.65 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేశామని రైతులు యూరియా కొరకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇంకా కూడా ఆర్ ఎస్ కె ల ద్వారా అవసరమైన చోట ఇండెంట్ పెట్టి స్టాక్ తెప్పిస్తామని సత్యవేడు సహాయ వ్యవసాయ సంచాలకులు సుబ్రమణ్యం వివరించారు. వ్యవసాయ శాఖ నుండి రాయితీ పట్టలు, స్ప్రేయర్లు, నాగేళ్లు అందించాలని రైతులు కోరగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించారని త్వరలోనే విధి విధానాలు అమలు చేస్తారని వారు తెలియజేశారు పశుపోషణ గురించి వైద్యాధికారి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ద్వారకానాద్, విస్తరణ అధికారి ప్రవీణ్, వ్యవసాయ సహాయకులు సోనియా, పశు వైద్యులు గౌరి, సహాయకులు సురేంద్ర, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రేపటినుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-చౌడేపల్లి : ఈనెల 14 నుంచి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి సోమశేఖర్ తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ 14న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు బాలల దినోత్సవం సందర్భంగా జరుగుతుందన్నారు. 15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు మాదకద్రవ్యాలపై అవగాహన పుస్తక పఠన ప్రాముఖ్యతపై చర్చ ఉంటుందన్నారు. 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు రంగనాథన్ పాతూరి నాగభూషణం వెంకటరమణయ్య తదితరులను స్మరించే కార్యక్రమం ఉంటుందన్నారు. 18న పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన వక్తృత్వ క్విజ్ క్రీడల పోటీలు ఉంటాయ న్నారు. 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన సామూహిక స్వీయ పట్టన వారోత్సవములు ముగింపు వేడుకలు జరుగుతాయి అన్నారు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

రేపటి నుంచి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర- చౌడేపల్లి : ఈనెల 14 నుంచి క్యాన్సర్ పై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు ఈ మేరకు ఆయన మండలంలోని పంచాయతీ కేంద్రం కాగతిలో ప్రజలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ ప్రసంగిస్తూ మండల వ్యాప్తంగా అన్ని సచివాలయంలో పురుషులలో నోటి క్యాన్సర్ స్త్రీలలో నోటి రొమ్ము గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌ను ఇంటింటికి ఆరోగ్య సిబ్బంది వెళ్లి స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారన్నారు. అసంక్రమిత వ్యాధులు 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ బిపి అధిక రక్తపోటు చక్కెర వ్యాధి, రక్తహీనత పరీక్ష చేసి జబ్బు ఉందా లేదాని గుండె మూత్రపిండాలు పక్షపాతం వ్యాధులు గుర్తించి అవగాహన కల్పించి ఎన్టీఆర్ వైద్య సేవ ఉన్న ఆస్పత్రులకు సిఫారసు చేసి ఉచితంగా వైద్య సేవలు అందిస్తారన్నారు. మండల ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సచివాలయ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ముక్కంటి ఆలయ ఈవో

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి మంగళవారం తిరుపతి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను కలెక్టరేట్‌లో మర్యా దపూర్వకంగాకలిశారు. ఈసందర్భంగా కలెక్టర్‌కు బాపిరెడ్డిముక్కంటి ప్రసాదాలు అందించడంతో పాటు శేషవస్త్రంతో సన్మానించారు.

స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తిచేయండి

- స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ప్రాజెక్టుల నిర్మాణ కంపెనీ ప్రతినిదులు, స్మార్ట్ సిటీ అధికారులతో మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య సమీక్షా సమావేశం నిర్వహించారు. నాలుగు మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు, సిటీ ఆపరేషన్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, శ్రీనివాస సేతు పనులపై అఫ్కాన్స్, మల్టి లెవల్ కార్ పార్కింగ్ నిర్మాణ సంస్థల ప్రతినిదులు పనుల పురోగతిపై వివరించారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు అన్ని ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సిటీ ఆపరేషన్ సెంటర్ పనులు వేగవంతం చేసి ఇచ్చిన గడువు లోపు పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు ప్రారంభించాలని అన్నారు. శ్రీనివాస సేతు లో పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, ఈ.ఈ.చంద్రశేఖర్, డి.ఈ.లు రాజు, మధు, లలిత, ఏఈకాం ప్రతినిదులు బాలాజీ, అనిల్, వివిధ ప్రాజెక్టుల సంస్థల ప్రతినిధులు, స్మార్ట్ సిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ నిర్మాణ పనులు అడ్డుకున్న రైతులు

విశాలాంధ్ర -చిత్తూరు : యాదమరి మండలం బండి వాండ్ల ఊరు గ్రామ పరిధిలో 400 కెవి హై విద్యుత్తు లైను భూ నిర్వాసితుల తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ యాదమరి మండలం బండి వాళ్ళ ఊరు పరిసర గ్రామాలకు చెందిన రైతులు మంగళవారం ధర్నాకు పూనుకున్నారు. ఈ సందర్భంగా రైతులు పొలాల్లో బైఠాయించి విద్యుత్ లైన్ పనుల ను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులకు కొబ్బరి, మామి డి భూములకు కర్ణాటక తమిళనాడు తరహా ఇక్కడ రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే విద్యుత్తు లైను ఏర్పాటు పనులను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. తగిన నష్టపరిహారం చెల్లించుకుంటే ఎట్టి పరిస్థితులను విద్యుత్తు లైను పనులను చేయనీయమని తెలిపారు . ఈ సంద ర్భంగా వారు కాంట్రాక్టర్ వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తమిళనాడు, కర్ణాటకలో ఎక్కువ మొత్తంలో నష్ట పరి హారం అందించిన కాంట్రాక్టర్ ఎనిమిది వేల రూపాయలు అందించి చేతులు దులుపు కుంటున్నారన్నారు. బండి వాళ్ళ ఊరు, కోడిగుట్ట, పుల్లయ్యగారి పల్లి గ్రామాలకు చెందిన 50 మంది రైతులు భూముల కోల్పోతున్నారని తమకు న్యాయపరమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తమకు పూర్తి నష్టపరిహారం చెల్లించిన తర్వాత పనులు చేయాలని కాంట్రాక్టర్లను కోరితే తమపై కేసులు పెడతామని బెదిరిస్తు న్నారన్నారు. ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బండి వాళ్ళ ఊరు కోడిగుట్ట గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ బడ్జెట్

బీసీలకు పెద్దపీట - అభివృద్ధే లక్ష్యంగా పద్దులు

- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ఉందని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. బీసీలకు పెద్దపీఠ వేయడంతోపాటు తాగు, సాగునీటీ ప్రాజెక్టులకు మహర్దశ కల్పించేలా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ రూపాకల్ప నలో రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవడం ప్రజాభిమాన్ని చూరగొంద˜న్నారు. బడ్జెట్ పై ఆయన స్పందనను పాత్రికేయులతో చరవాణి ద్వారా మంగళవారం పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వనరులను ఇష్టానూసారంగా దోచుకోవ డంతో రాష్ట్రం ఆదాయానికి అధిక మొత్తంలో గండిపడిందని పేర్కొన్నారు. తరలివచ్చిన పరిశ్రమలను తన దుందుడుకుతనంతో వ్యవహరించిన తీరు కారణంగా రాష్ట్రం నుంచి పలు పరిశ్రమలు తరలివెళ్లిపోయాయని వాపోయారు. అంతేకాక పరిమితికి మించి రుణాలను అధిక వడ్డీలకు తీసుకొచ్చి దోచుకున్నారని ఆరోపిం చారు. ప్రభుత్వ ఆస్తులను కూడా తాకట్టు పెట్టడంతోపాటు కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా దారి మళ్లించి రాష్ట్రాన్ని అప్పుల ఊబి లోకి నెట్టారని చెప్పారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడుఆర్థికపరిస్థితులను చెక్కబెడుతూసందపను సృష్టించడానికి చేస్తున్న ప్రయ త్నంలో భాగంగా ఇప్పుడు వినాసనం నుంచి అభివృద్ధి వైపు నవ్యాంధ్ర ప్రదేశ్ పరుగులు తీసే పరిస్థితి ఏర్పడుతోం దన్నారు. ఇలా కష్టనష్టాలను భరిస్తూ ఆర్థిక వ్యవస్థను బలో పేతం చేస్తూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఇచ్చిన హామీల మేరకు పథకాలను అమలు పరుస్తూ ఉద్యోగ, ఉపాధ్యా యులకు ఒకటో తారీఖునే జీతాలు, అవ్వాతా తలకు ఫించన్లు అందిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర బడ్జెట్ ను కూడా అబివృద్ధే అజెండా రూపొందించి పలు అభివృద్ధి కార్యక్ర మాలతో పాటు బీసీలకు పెద్దపీఠ వేశారని చెప్పారు. దాంతోపాటు తాగు, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధులను కేటాయించిన విష యాన్ని గుర్తుచేశారు. అలాగే విద్య, వైద్య, వ్యవసాయ రంగా లను అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ కేటాయింపులు జరిగాయని చెప్పారు. రాష్ట్రానికి పట్టు కొమ్మలైన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా నిధులను కేటాయించి కూటమి ప్రభుత్వం సంక్షేమంలో తమ ఉద్దేశ్యాన్ని చాటిందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందనేందుకు ఈ బడ్జెట్ ఒక ఉదాహర ణగా తేల్చిచెప్పారు. ఈ ప్రజా బడ్జెట్ రూపకల్పనకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్ లకు తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

స్విమ్స్- ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో

సియంఇ విజయవంతం

విశాలాంధ్ర- తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో 12.11.2024వ తేదీ మంగళవారం ఉదయం 10:00 గంటలకు శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సి.ఎం.ఇ) ను నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ తెలియ జేశారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డా. క్రిష్ణసింహారెడ్డి, అసోసియేట్ ప్రొ. డా. ప్రకాష్ బాబు, అసిస్టెంట్ ప్రొ. డా. రోహిత్ గుప్త ముఖ్య అతిధిలుగా విచ్చేసిన డా. జై పాండ్య, డా.అమిర్ రషీద్ సంయు క్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ కుమార్ మాట్లాడుతూ... ఎమర్జన్సీ మెడిసిన్ అనేది వేగవంతమైన మరియు సవాలుతో కూడిన రంగమని, పేషంట్లకు అనేక రకాల వైద్య పరిస్థితులను నిర్వహిం చడానికి ఎమర్జెన్సీ చికిత్సను అందించ డానికి ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యులు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా విచ్చేసిన డాఎఎ జై పాండ్య, మరియు డా? అమిర్ రషీద్ వారి యొక్క అనుభవాలను మనతో పంచుకోవడం అభినందనీయమని తెలియజేశారు.ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డా. క్రిష్ణ సింహారెడ్డి మాట్లాడుతూ.. 2010సం నందు స్విమ్స్ లో ఎమర్జెన్సీ విభాగంను ప్రారంభించడం జరిగిందని, అప్పటి నుండి పేషంట్లకు ఎల్లవేళల అందుబాటులో వుండి వారికీ త్వరితగతిన చికిత్సను అందిస్తు స్విమ్స్ ను అత్యున్నత స్థాయిలో వుంచడానికి ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగపు డాక్టర్లు ఎల్లవే ళల కృషిచేస్తున్నారని తెలిపారు. ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగం అసోసియేట్ ప్రొ? డాఎఎ ప్రకాష్ బాబు తక్కువ వనరులు వున్నప్పుడు అత్యవసర సేవ అనే అంశంపై మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ మెడిసిన్ 24/7 అందు బాటులో వుండే విభాగమని అత్యవ సర పరిస్థితులకు అవసరమైన ప్పుడు తక్షణ వైద్యం అందిస్తారని, ఇందులో కార్డియక్, ట్రామా కర్, శ్వాసకోస ఇబ్బందులు, స్ట్రోక్, ఇతర ఎమ ర్జెన్సీ పరిస్థితులు ఎదురైనప్పుడు ఎమర్జెన్సీ విభాగపు వైద్యులు అందుబాటులో వుండి పేషంట్లకు మెరుగైన సేవలు అందిస్తూ కొన్ని అనివార్య పరిస్థితుల్లో ఇతర వైద్య విభాగాలకు పేషంట్లకు రెఫర్ చేసి వైద్యం అందించడం జరుగుతుం దని తెలిపారు. మరియు వనరులు తక్కువగా వున్నప్పుడు ఎలా వాడుకొని అత్యుత్తమ చికిత్స అందించ వచ్చో వివరించారు. యుఎ స్ఎ. టెక్సాస్ నుండి విచ్చేసిన డా. జై పాండ్య మాట్లాడుతూ... అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వైద్యుల కు వివరించారు. యుఎస్ఎ. టెక్సాస్ నుండి విచ్చేసిన డా. అమిర్ రషీద్ మాట్లాడుతూ...అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వైద్యులకు వివరించారు. ఈ కార్యక్రమానికి సిఎంఓ డా. శివశంకర్, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగపు వైద్యులు పాల్గొన్నారు.

నవంబరు 18వ తేదీన సచివాలయాలు వద్ద జరిగే

ధర్నాను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి పిలుపు

విశాలాంధ్ర -తిరుపతి : మంగళవారం సాయంత్రం 5 గంటలకు తిరుపతి సిపిఐ నగర సమితి సమావేశం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేయాలని జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు గ్రామాలలో ఒకటిన్నర సెంట్లు పట్టణాలలో ఒక సెంట్లు చొప్పున ఇండ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగింది అన్నారు ఆయా ఇళ్ల స్థలాలు పట్టణాలకు దూరంగా నివాసం యోగం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగింది అన్నారు అందులో చాలా మంది పేదలకు ఎప్పటి వరకు ఇళ్ల స్థలాలు చూపించలేదు అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆనాడు వైసీపీ ప్రభుత్వానికి చెప్పినప్ప టికీ లెక్క చేయకుండా ముందుకి వెళ్ళింది అని చెప్పారు ఆనాడు కాకి లెక్కలతో 32 లక్షల మందికి పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలు పట్ల శమీ కథ లేదన్నారు పైగా ఇంటి నిర్మాణానికి లక్ష 80 000 రూపాయలు మాత్రమే ప్రకటించింది అ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేదని నిరుపేదలు ఎవరు కూడా ఇంటిని మనం చేపట్టలేదు అన్నారు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల లో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇస్తామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి ఇంటికి నాలుగు లక్షల రూపాయలు చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది అన్నారు ఇంటి స్థలాలు కేటాయింపు పట్ల చంద్రబాబు గారి ప్రభుత్వం ఇచ్చిన హామీను అమలు చేయాలని సిమెంటు ఇసుక ఇసుక కంకర ఇనుము సామాగ్రి ధరలు పెరిగిపోవడంతో ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని కోరారు పేదలకు ఇంతే స్థలాలు ఇల్లు నిర్మాణం కోసం నిరుపేదల కోసం సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయం వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్ర మంలో సిపిఐ కార్యదర్శి జె విశ్వనాథ్ కేవై రాజా ఉదయ్ కుమార్ పద్మనాభ రెడ్డి రామచంద్రయ్య మంజుల రత్తమ్మ గోవింద్ స్వామి వెంకటేష్ అల్లా భాష లక్ష్మి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.